ఈనాడు ఆదివారం జులై 13, 2025

TELANGANA COUNCIL OF HIGHER EDUCATION

# ఎప్‌సెట్ మాక్ సీట్ల కేటాయింపు

- 13 నుంచి 15 వరకు ఆప్షన్లు మార్చుకునే అవకాశం
- 18న తొలి విడత సీట్ల భర్తీ

ఈనాడు, హైదరాబాద్: రాష్ట్రంలోని ఇంజినీరింగ్ కళాశాలల్లో ఎప్‌సెట్-2025కు సంబంధించిన మాక్ సీట్ల కేటాయింపు ప్రక్రియ మొదలైంది. శనివారం ఫలితాలు వెల్లడయ్యాయి. ప్రభుత్వ, ప్రైవేటు యూనివర్సిటీలు, కళాశాలల్లో మొత్తం 83,054 సీట్లకుగానూ.. 77,154 మందికి కేటాయించినట్లు టీజీఎప్‌సెట్ కన్వీనర్ దేవసేన తెలిపారు. ఐచ్ఛికాలు(ఆప్షన్లు) ఇవ్వడంలో ఏమైనా పొరపాట్లు చేసి ఉంటే..సరిదిద్దుకునేందుకు ఈ నెల 13 నుంచి 15 వరకు అవకాశాన్ని కల్పిస్తున్నామని, ఆ మేరకు ఆప్షన్లు మార్చుకోవచ్చన్నారు. ఈ మాక్ కౌన్సెలింగ్‌లో 16,905 మంది ఆప్షన్లు ఇచ్చినప్పటికీ... సీట్ల లభ్యత, రిజర్వేషన్ తదితర కారణాలతో సీట్లు లభించలేదని కన్వీనర్ తెలిపారు. ఈడబ్ల్యూఎస్ కోటాకింద 6,021 మందికి సీట్లు లభించాయని వివరించారు. మార్పులు చేర్పులు అనంతరం ఈ నెల 18న తొలివిడత సీట్ల భర్తీ చేపట్టే అవకాశాలున్నాయని వెల్లడించారు.

...మిగతా 2లో

## ఎప్‌సెట్ మాక్ సీట్ల కేటాయింపు

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్రంలో 83,054 ఇంజినీరింగ్ సీట్ల కోసం 95,256 మంది విద్యార్థులు ధ్రువీకరణ పత్రాల పరిశీలనకు హాజరయ్యారు. వీరిలో 94,059 మంది వెబ్ ఆప్షన్లు నమోదు చేశారు. కొందరు విద్యార్థులు పరిమిత సంఖ్యలో ఆప్షన్లు పెట్టుకోవడం, కోరుకున్న కళాశాలల్లో సీట్లు లేకపోవడంతో 16,905 మంది ఆప్షన్లు ఇచ్చినా నమూనా కేటాయింపుల్లో సీట్లు లభించలేదు. ప్రస్తుతానికి 77,154 మంది విద్యార్థులకు కన్వీనర్ సీట్లు కేటాయించగా..ఇంకా 5900 సీట్లు అందుబాటులో ఉన్నట్లు వివరించారు.

### విద్యార్థులు ఏం చేయాలి

నమూనా కేటాయింపులు అంచనాలు మాత్రమే. నమూనా కేటాయింపుల ఫలితాలతో అభ్యర్థులు ఇప్పటికే ఇచ్చిన ఆప్షన్లలో ఈ నెల 13 నుంచి 15 వరకు సవరణలు చేసుకోవచ్చు. ఒకవేళ సవరణలు చేయకుంటే..ఆ ఆప్షన్లనే పరిగణనలోకి తీసుకుని తొలివిడత సీట్ల భర్తీ చేపడతారు.

**మాక్ కేటాయింపులు ఇలా...**

| విద్యాసంస్థలు | కాలేజీలు | సీట్లు | భర్తీ అయినవి | ఖాళీ సీట్లు | భర్తీ శాతం |
|---|---|---|---|---|---|
| ప్రభుత్వం | 1 | 195 | 119 | 76 | 61.03 |
| యూనివర్సిటీ | 20 | 6108 | 5163 | 945 | 84.53 |
| ప్రైవేటు వర్సిటీ | 2 | 1367 | 1357 | 10 | 99.26 |
| ప్రైవేటు | 149 | 75384 | 70515 | 4869 | 93.54 |
| **మొత్తం** | **172** | **83054** | **77154** | **5900** | **92.89** |

ఆదివారం । 13 । జూలై । 2025
హైదరాబాద్ । www.sakshi.com

# టీజీఈఏపీసెట్-2025 మాక్ అలాట్‌మెంట్ విడుదల

సాక్షి, హైదరాబాద్: ఇంజనీరింగ్ యూజీ కోర్సుల్లో ప్రవేశాలకు సంబంధించి టీజీఈఏపీసెట్-2025 మాక్ అలాట్‌మెంట్‌ను సెట్ కన్వీనర్, సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ శ్రీదేవసేన శనివారం విడుదల చేశారు. జూలై 1 నుంచి 8వ తేదీ వరకు విద్యార్థుల ధ్రువపత్రాల పరిశీలన, ఈనెల 6 నుంచి 10వ తేదీ వరకు ఆప్షన్ల నమోదుకు అవకాశం కల్పించారు. తాజాగా మాక్ అలాట్‌మెంట్/ప్రాబబుల్ అలాట్‌మెంట్‌ను విడుదల చేశారు. ప్రస్తుతం ఇచ్చిన ఆప్షన్లను ఈనెల 13 నుంచి 15వ తేదీ మధ్య మార్చుకునే వీలుంటుందని, దీని ఆధారంగా మొదటి విడత సీట్ అలాట్‌మెంట్ జాబితా విడుదల చేయనున్నట్లు ఆమె తెలిపారు.

నవతెలంగాణ ఆదివారం 13 జులై 2025

# ఎప్‌సెట్ మాక్ కౌన్సెలింగ్‌లో 77,154 మందికి సీట్ల కేటాయింపు

- సీట్లు పొందని వారు 16,905 మంది
- నేటినుంచి వెబ్‌ఆప్షన్ల మార్పులకు అవకాశం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ఇంజినీరింగ్, ఫార్మసీ కోర్సుల్లో 2025-26 విద్యాసంవత్సరంలో ప్రవేశాల కోసం ఆన్‌లైన్‌లో నిర్వహించిన ఎప్‌సెట్ (ఎంసెట్) తొలివిడత కౌన్సెలింగ్ ప్రక్రియలో భాగంగా మొదటి సారిగా ప్రవేశపెట్టిన మాక్ సీట్లను సాంకేతిక విద్యాశాఖ శనివారం కేటాయించింది. ఈ మేరకు ఎప్‌సెట్ ప్రవేశాల కన్వీనర్, సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ శ్రీదేవసేన శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. 95,256 మంది అభ్యర్థులు ధ్రువపత్రాల పరిశీలనకు హాజరయ్యారని తెలిపారు. 94,059 మంది అభ్యర్థులు 56,63,308 వెబ్‌ఆప్షన్లను నమోదు చేశారని వివరించారు. రాష్ట్రంలో 172 ఇంజినీరింగ్ కాలేజీల్లో 83,054 సీట్లు కన్వీనర్ కోటాలో ఉన్నాయని తెలిపారు. మాక్ కౌన్సెలింగ్‌లో భాగంగా 77,154 (92.89 శాతం) మంది అభ్యర్థులకు సీట్లు కేటాయించామని పేర్కొన్నారు. ఇంకా 5,900 (7.11 శాతం) సీట్లు మిగిలాయని వివరించారు.

సరిపోయినన్ని వెబ్‌ఆప్షన్లను నమోదు చేయకపోవడం, ఇతర కారణాల వల్ల 16,905 మందికి సీట్లు కేటాయించలేదని తెలిపారు. ఆర్థికంగా వెనుకబడిన తరగతులు (ఈడబ్ల్యూఎస్) కోటా కింద 6,021 మందికి సీట్లు కేటాయించామని పేర్కొన్నారు. ఆదివారం నుంచి ఈనెల 15 వరకు వెబ్‌ఆప్షన్ల మార్పు, చేర్పులకు అవకాశం కల్పించామని వివరించారు. వాటినే ఎప్‌సెట్ మొదటి విడత వెబ్‌ఆప్షన్లుగా పరిగణనలోకి తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రత్యేక కేటగిరీ (ఎన్‌సీసీ/స్పోర్ట్స్) కింద ఉన్న అభ్యర్థులకు మాక్ కౌన్సెలింగ్‌లో సీట్లు కేటాయించలేదని తెలిపారు. వారికి ఎప్‌సెట్ కౌన్సెలింగ్‌లోనే సీట్లు కేటాయిస్తామని పేర్కొన్నారు. ఈనెల 18న ఎప్‌సెట్ తొలివిడత ప్రవేశాలకు సంబంధించిన సీట్లను కేటాయిస్తామని వివరించారు. ఇతర వివరాలు, వెబ్‌ఆప్షన్ల కోసం https://tgeapcet.nic.in వెబ్‌సైట్‌ను సంప్రదించాలని కోరారు.

**మాక్ సీట్ల కేటాయింపుతో అభ్యర్థులకు ఉపయోగం : బాలకిష్టారెడ్డి**

ఎప్‌సెట్ మాక్ కౌన్సెలింగ్‌లో కేటాయించిన సీట్లను అభ్యర్థులు జాగ్రత్తగా పరిశీలించాలని ఉన్నత విద్యామండలి చైర్మెన్ వి బాలకిష్టారెడ్డి శనివారం ఒక ప్రకటనలో సూచించారు. అవసరమైతేనే వెబ్‌ఆప్షన్లలో మార్పులు చేయాలని కోరారు. విద్యార్థులకు ఉపయోగపడడం కోసమే మాక్ కౌన్సెలింగ్‌లో సీట్లు కేటాయించామని తెలిపారు. అభ్యర్థులు ఇచ్చిన వెబ్‌ఆప్షన్ల ఆధారంగా వారి ర్యాంకు, రిజర్వేషన్, లింగం ఆధారంగా సీట్లు కేటాయింపు ఉంటుందని పేర్కొన్నారు. మాక్ సీట్ల కేటాయింపు తర్వాత వారికి అవగాహన కలుగుతుందని వివరించారు. అభ్యర్థులు చేసిన తప్పులు, సరైన ఆప్షన్లు ఇవ్వకపోవడం, సరైన కాలేజీ, బ్రాంచీ రాలేదన్న వాటిని సరిదిద్దుకోవడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. మాక్ సీట్ల కేటాయింపు తర్వాత వెబ్‌ఆప్షన్లలో మార్పు, చేర్పులకు అవకాశముంటుందని వివరించారు. ఒకవేళ మాక్ సీట్ల కేటాయింపుతో సంతృప్తిగా ఉంటే వారు ఆప్షన్లలో మార్పులు చేయొద్దని సూచించారు.

ఆంధ్రప్రభ ఆదివారం 13-7-2025

# తొలి విడతలో 77,154 ఇంజినీరింగ్ సీట్ల కేటాయింపు

## మిగిలిపోయిన 5,900 సీట్లు

- **13 నుండి 15 వరకు ఎడిట్ ఆప్షన్లు**
- **92.89 శాతం సీట్ల భర్తీ**
- **విద్యార్థుల మొబైల్‌లకు సీట్ల వివరాలు**

**హైదరాబాద్, ఆంధ్రప్రభ:** ఇంజినీరింగ్ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించిన తొలిదశ కౌన్సెలింగ్‌లో 92.89 శాతం సీట్లు భర్తీ అయ్యాయి. ఈ మేరకు శనివారం సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ దేవసేన మాక్ సీట్ల కేటాయింపు విడుదల చేశారు. ఇంజినీరింగ్ కౌన్సెలింగ్ ప్రక్రియ ఈనెల 1న ప్రారంభమై 8 వరకు కొనసాగింది. వెబ్ ఆప్షన్ల నమోదు చేసుకునేందుకు ఈనెల 6నుంచి 10వరకు అవకాశం కల్పించారు. ఇందులో సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కు 95,256 మంది హాజరు కాగా...94,059 మంది వెబ్ ఆప్షన్లు చేసుకున్నారు. వీరిలో 5,66,33,08 ఆప్షన్లు ఎన్నుకోగా మొత్తం 83,054 సీట్లకు 77,154 కేటాయింపు జరిగాయి. ఇందులో 5,900 సీట్లు మిగిలి ఉండటం గమనార్హం. సీట్ల వివరాలను విద్యార్థుల మొబైల్‌లకు పంపించారు.

మాక్ అలాట్‌మెంట్‌లో సీట్ల కేటాయింపు తర్వాత ఈనెల 13 నుంచి 15 వరకు సవరించుకునే అవకాశం కల్పించారు. 15న సవరించిన కాలేజీలను ఆధారంగా ఈ నెల 18 సీట్ల కేటాయింపు జరగనుంది.